## నేడు ఆత్మకూర్.ఎస్ మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ఆత్మకూర్.ఎస్, అక్టోబర్ 4 : మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా వి.వెంకటేశ్వర్లు కందగట్ల, ఎం.నాగేశ్వర్‌రావు పాత సూర్యాపేట, పి.వెంకటేశ్వర్లు మోడల్ స్కూల్, జె.జాన్ మిడతనపల్లి, డి.ఎమ్మెల్యే నశింపేట, టి.అన్నపూర్ణాచారి ఆత్మకూర్.ఎస్, గురువయ్య కోటపహాడ్, టి.వెంకటనారాయణ తుమ్మలపెన్‌పహాడ్, కె.రవికుమార్ ఏపూరు, పి.కరుణాకర్‌రెడ్డి పాతర్లపహాడ్, కె.రాములు రామన్నగూడెం, జి.సోమని ఏనుబాముల, బి.శ్రీనివాస్‌రావు ముక్కుడుదేవులపల్లి, టి.రవీందర్ తెట్టెకుంటతండా, ఎస్.చౌదర్‌రెడ్డి కందగట్ల, పి.లింగయ్య లక్మాతండా, కె.శ్రీనివాస్‌నాయుడు భజనతండా, పి.వెంకటయ్య కాసిగూడెం, ఎస్.మాధవి పాతర్లపహాడ్, టి.శ్రీనివాసాచారి బొప్పారం, డి.పద్మ మక్తా కొత్తగూడెం, ఎం.డి.షఫీ ముక్కుడుదేవులపల్లి, ఎం.డి.మోహినస్ గౌస్‌తండా, బి.సరిత ఇస్తాళాపురం, బి.నాగమ్మ కేజీబీఎస్ ఆత్మకూర్.ఎస్ ఎంపికయ్యారు. గురువారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారిని ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో సన్మానించనున్నట్లు ఎంఈఓ దారాసింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లా ఓటర్లు 9,64,346

- ఓటరు తుది జాబితా విడుదల చేసిన ఎన్నికల సంఘం
- 4,75,915 మంది పురుషులు.. 4,88,374 మంది స్త్రీలు, ఇతరులు 57 మంది
- అత్యధికంగా తుంగతుర్తి, అత్యల్పంగా సూర్యాపేట నియోజకవర్గంలో ఓటర్లు
- సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో అధికంగా మహిళా ఓటర్లు
- రెండు నెలల్లోనే 20,211 మంది కొత్తగా ఓటు నమోదు

సూర్యాపేట, అక్టోబర్ 4 : జిల్లాలో 2023 అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలనే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టి అర్హులను ఓటర్లుగా నమోదు చేయించడం జరిగింది. దాంతో ఓటర్ల సంఖ్య పెరిగింది. సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజక వర్గాలు ఉండగా 26 మండలాలు ఈ నియోజక వర్గాల పరిధిలో ఉన్నాయి. 1,201 పోలింగ్ కేంద్రాల పరిధిలో 9,64,346 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 4,75,915 మంది ఉండగా మహిళా ఓటర్లు 4,88,374 మంది ఉన్నారు. ఇతరులు 57 మంది ఉన్నారు. హుజూర్‌నగర్ నియోజక వర్గంలో 2,42,858 మంది ఓటర్లు ఉండగా కోదాడ నియోజక వర్గంలో 2,37,437 మంది, సూర్యాపేట నియోజక వర్గంలో 2,35,341 మంది ఓటర్లు, తుంగతుర్తి నియోజక వర్గంలో 2,48,710 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో 477 మంది సర్వీస్ ఓటర్లు ఉండగా 92 మంది ఎన్ఆర్ఐలు ఓటు హక్కును నమోదు చేసుకోవడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా నాలుగు నియోజక వర్గాల్లో మహిళా ఓటర్లే అధిక సంఖ్యలో ఉన్నారు.

### 80 ఏండ్లు పైబడిన వారు 14,712 మంది..

ఎన్నికల సంఘం ఈ సార్వత్రిక ఎన్నికల నుంచి 80 ఏండ్లు పై బడిన వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించింది. దాంతో 80 సంవత్సరాలు పై బడిన ఓటర్ల జాబితాను ప్రత్యేకంగా రూపొందించారు. జిల్లా వ్యాప్తంగా 14,712 మంది 80 ఏండ్లు పై బడిన వారు ఉన్నట్లు గుర్తించారు. వారిలో హుజూర్‌నగర నియోజక వర్గంలో 3,148 మంది, కోదాడ నియోజక వర్గంలో 3,478, సూర్యాపేట నియోజక వర్గంలో 3,651 మంది, తుంగతుర్తి నియోజక వర్గంలో 4,435 మంది ఉన్నారు.

**ఎన్నికల సంఘం విడుదల చేసిన తుది ఓటర్ల జాబితా..**

| నియోజక వర్గం | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం ఓటర్లు |
|---|---|---|---|---|
| హుజూర్‌నగర్ | 1,18,801 | 1,24,040 | 17 | 2,42,858 |
| కోదాడ | 1,16,392 | 1,21,030 | 15 | 2,37,437 |
| సూర్యాపేట | 1,15,743 | 1,19,581 | 17 | 2,35,341 |
| తుంగతుర్తి | 1,24,979 | 1,23,723 | 8 | 2,48,710 |
| | 4,75,915 | 4,88,374 | 57 | 9,64,346 |

### పెరిగిన ఓటర్లు..

ఈ ఏడాది జనవరి 1వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాలో జిల్లా వ్యాప్తంగా 9,14,191 మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు. ఆగస్టు 21న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో జిల్లా ఓటర్ల సంఖ్య 9,34,402కు చేరుకుంది. అంటే 20,211 మంది ఓటర్లు కొత్తగా ఓటు నమోదు చేసుకోవడం జరిగింది. ఫామ్-6 ద్వారా నూతనంగా ఓటు కోసం దాదాపు 36,247 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఫామ్-7 ద్వారా 22,774 దరఖాస్తులు, ఫామ్-8 ద్వారా 15,842 దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటినీ పరిశీలించిన అధికారులు తుది ఓటరు జాబితాను విడుదల చేయడం జరిగింది. తుది ఓటు జాబితాలో 9,64, 346 మంది ఓటర్లు ఉన్నారు. అంటే ఏడాది కాలంలో 50,155 మంది ఓటర్లు చేరడం జరిగింది.



జెండా ఊపి హైదరాబాద్ పర్యటనను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

## యువత ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

- అదనపు కలెక్టర్ ప్రియాంక

సూర్యాపేట, అక్టోబర్ 4 : యువత ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక అన్నారు. ఓటు హక్కు అవగాహనలో భాగంగా స్వీప్ కార్యక్రమంలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని బుధవారం ప్రత్యేక బస్సుల్లో హైదరాబాద్ పర్యటనకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు అవశ్యకతపై పాటలు, పద్యాలు, నాటక ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు. పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన వారిని హైదరాబాద్ పర్యటనకు తీసుకువెళ్తున్నట్లు చెప్పారు. పర్యటనకు నోడల్ అధికారిగా డీఈఓ అశోక్, డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, డీపీఆర్ఓ రమేశ్ ఉంటారన్నారు.


సభకు అభివాదం చేస్తున్న గౌడ కుల ప్రముఖులు

## గౌడ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్

బొడ్రాయిబజార్, అక్టోబర్ 4 : గౌడ్ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ అన్నారు. బుధవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన గౌడ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో గౌడ్‌లకు రెండు ఎకరాల్లో రూ.2 కోట్లతో ఆత్మ గౌరవ భవనం ఏర్పాటు చేసేందుకు మంత్రి జగదీశ్‌రెడ్డి హామీ ఇచ్చారని, రెండు మూడు రోజుల్లో నిర్మాణానికి శంకుస్థాపన చేసుకుందామన్నారు. అలాగే సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని భవనంలోనో లేక మరో ప్రాంతంలోనే స్థలాన్ని గుర్తిస్తే అనుమతులు తీసుకుని ఏర్పాటుకు కృషి చేద్దామన్నారు. జడ్పీ వైస్ చైర్మన్‌గా తనకు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నిమ్మల శ్రీనివాస్‌గౌడ్‌కు అవకాశం కల్పించారంటే గౌడ్‌లపై మంత్రి జగదీశ్‌రెడ్డికి ఉన్న అభిమానం అర్థం చేసుకోవాలన్నారు. జిల్లా అధ్యక్షుడు కారింగుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు యెలికట్టె విజయ్‌కుమార్, తెలంగాణ కల్లుగీత సంఘాల సమన్వయకర్త బాలగోని బాలరాజ్‌గౌడ్, బిక్కి బుచ్చయ్యగౌడ్, చనగాని అంజమ్మ, చిత్తలూరి నారాయణ, తండు సత్యనారాయణ, లింగయ్య పాల్గొన్నారు.

## జీపీఎఫ్ కార్యాలయం ప్రారంభం

సూర్యాపేట, అక్టోబర్ 4 : ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) విభాగానికి జిల్లా కేంద్రంలో నూతనంగా కార్యాలయం ప్రారంభించడం జరిగిందని జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నూతన జీపీఎఫ్ కార్యాలయంను ఆమె ప్రారంభించి మాట్లాడారు. జిల్లా పరిషత్ విభజనలో భాగంగా ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో ఉన్న ఈ కార్యాలయం ఇప్పుడు సొంత జిల్లాకు పూర్తి స్థాయిలో తరలించినట్లు తెలిపారు. దాంతో జిల్లాలోని 2,399 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఇప్పటి వరకు 19 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు జీపీఎఫ్ లోన్, పార్ట్ ఫైలన్, ఫైనల్ పేమెంట్ కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని వాటి పేమెంట్ ప్రక్రియను ప్రారంభించినట్లు చెప్పారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సేవలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సురేశ్, డీఈఓ కార్యాలయ పర్యవేక్షకుడు శ్రవణ్‌కుమార్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జీపీఎఫ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దీపిక

## సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీఠ

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, అక్టోబర్ 4 : రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడలకు పెద్దపీఠ వేస్తున్నారని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని 9వ వార్డులో మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో క్రీడా ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేసి మాట్లాడారు. క్రీడాకారులు ఈ కిట్లను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్, బీఆర్ఎస్ నాయకులు బత్తుల జానీ, బొల్లెద్దు దశరథ, గుండగాని నాగభూషణం, మచ్చ రాము, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


యువతకు క్రీడా కిట్‌ను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- ఎంపీపీ కుమారీ

చివ్వెంల, అక్టోబర్ 4 : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని ఎంపీపీ ధరావత్ కుమారీబాబూనాయక్, జడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బతుకమ్మ చీరెల పంపిణీలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ పండుగను జరుపుకోవాలని సూచించారు. మండలంలో మొత్తం 18,198 మందికి బతుకమ్మ చీరెలు అందనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మి, ఎంపీఓ గోపి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


ఎంపీడీఓ కార్యాలయంలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కుమారి, జడ్పీటీసీ సంజీవ్‌నాయక్

**ప్రకటన**

నా క్లయింట్ అయిన పెండ్లి రమాదేవి, భర్త వెంగళరావు అనబడే కమతం రమాదేవి, తండ్రి కమతం వెంకటస్వామి నివాసం మేళ్ళచెర్వు మరియు మండలం, సూర్యాపేట జిల్లా గారి నుండి సంజాయిషి పొంది సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,
నా క్లయింటు క్రింది షెడ్యూలు ఆస్తిని రిజిస్టర్ దస్తావేజు నెం.2949/2011, ఎస్.ఆర్.ఓ. కోదాడ ద్వారా కొనుగోలు చేసియున్నారు. ఇట్టి దస్తావేజుకు లింకు దస్తావేజు నెం.7291/2008 ఉన్నది. ఇట్టి దస్తావేజును నా క్లయింటు మేళ్ళచెర్వులో జిరాక్సు తీసుకొనుటకు వెళ్ళగా పోయినది. ఇట్టి దస్తావేజును ఎంత వెతికినను లభించలేదు. ఇట్టి దస్తావేజు నెంబర్ 7291/2008 ద్వారా ఎవరైనను తనఖాలు, అగ్రిమెంట్లు, లీజు, తాకట్టు గాని, కుదవ పెట్టడం గాని చేసి ఉన్నట్లు అయితే మీ యొక్క అభ్యంతరమును ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో ఈ క్రింది చిరునామాకు తగు ఆధారాలతో తెలియపరచవలెను. నా క్లయింట్ ఇట్టి లింకు దస్తావేజు నెం.7291/2008ను ఎటువంటి దుర్వినియోగం చేయలేదు.

**షెడ్యూలు ఆస్తి:**
నల్లగొండ జిల్లా రిజిస్ట్రారు వారి అజ్మాయిషీకి లోబడి కోదాడ సబ్-రిజిస్ట్రార్ వారి కార్యాలయాధికారి పరిధిలోయున్న సూర్యాపేట జిల్లా, మేళ్ళచెర్వు మండలం, మేళ్ళచెర్వు గ్రామ పంచాయతీ మరియు మేళ్ళచెర్వు గ్రామ రెవిన్యూ లిమిట్స్‌లో చేరియున్న సర్వే నెం.780/ఉ మిం.లే. మేళ్ళచెర్వు గ్రామ పంచాయితీ వారి బ్లాకు నెం.8లో హరిజనవాడ న్యూప్లాటింగ్ ఏరియాలో గల ఖాళీ స్థల విక్రయ విస్తీర్ణం చ.54.5లకు సరియైన 45-569 చ.మీ.లు
**హద్దులు:** ఉత్తరం:మహంకాళి ప్రభావతి గారి స్థలం, దక్షిణం: కొప్పు రావూరి శింగరయ్య గారి స్థలం, తూర్పు: పెండ్లి సత్యం గారి స్థలం, పడమర: 12.0 రోడ్డు కమతం బక్కయ్యచే వదలబడినది.

సం/- **నాగుబండి కృష్ణమూర్తి**
అడ్వకేట్
ఇంటి నం.3-199/1/సి, పబ్లిక్ క్లబ్ ఎదురుగా,
నయానగర్, కెదాడ-50820
సూర్యాపేట జిల్లా, సెల్ నెం.9848256389

**మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, సూర్యాపేట.**

**ఓ.యస్. నెం. 262 ఆఫ్ 2023**

ఇరువురి మధ్య
1. గుండా యాదగిరి
2. మర్కల సాయి గీత
3. గుండా కిశోర్

--- ప్లెయింటిఫ్స్

మరియు

1. గుండా చంద్రశేఖర్
2. ఎవరికి సంబంధించితే వారికి

--- డిఫెండెంట్స్

పైన తెలిపిన ప్లెయింటిఫ్ నెం.1 కు భార్య మరియు ప్లెయింటిఫ్ నెం.2&3 తల్లి (లేటు) గుండా నాగమణి కు పైన తెలిపిన ప్లెయింటిఫ్స్ లని వారసులుగా డిక్లేర్ చేయమని పైన తెలిపిన కోర్టు నందు దావా వేసినారు. ఇట్టి కేసు వాయిదా తేదీ 12-10-2023 ఉదయం 10:30 గంటలకు స్వయంగా కానీ, వకీలు ద్వారాకానీ తమ అభ్యంతరములు తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరం లేదని భావించి చట్ట ప్రకారం పరిష్కరించ బడును.

(కోర్టు అనుమతితో)
ఇట్లు
దేశపాక కిశోర్
ఆర్. యాదగిరి
కె. వెంకటేశ్వర్లు
అడ్వకేట్స్, సూర్యాపేట
సెల్: 9908360087

సూర్యాపేట
తేది 05-10-2023.